TELTEL/2021/81472



# ప్రభ

దినపత్రిక
ప్రజ శ్రేయస్సే - ప్రభ లక్ష్యం

## విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా ప్రభ దినపత్రికలో బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

ప్రభ
సంప్రదించవలసిన ఫోన్ నంబర్
9642555562

ఎడిటర్ -భైరోజు కిషోర్ చారి | తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి - 4 | సంచిక- 143 | ఆదివారం | 20-7-2025 | పేజీలు- 8 | వెల రూ. 5



బ్రిటన్, మాల్దీవులలో

## ప్రధాని టూర్

- 25న మాల్దీవులకు..
- వాణిజ్య, ద్వైపాక్షిక ఒప్పందాలు
- మాలే జాతీయ దినోత్సవ వేడుకల్లో చీఫ్ గెస్ట్‌గా హాజరు

న్యూఢిల్లీ ,

ప్రధాని మోదీ రెండు విదేశీ పర్యటనలకు వెళ్లనున్నారు. ఈ నెల 23-26 తేదీల్లో యూకే, మాల్దీవుల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు విదేశాంగ శాఖ వివరాలను వెల్లడించింది. ఇటీవలే ప్రధాని ఐదు దేశాల పర్యటనకు వెళ్లొచ్చారు. కొద్ది రోజుల గ్యాప్‌లనే మరో రెండు విదేశీ పర్యటనలకు వెళ్తున్నారు. 23, 24 తేదీల్లో మోదీ యునైటెడ్ కింగ్‌డమ్‌లో పర్యటించనున్నారు. అక్కడ భారతదేశం-యూకే మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకం చేయనున్నారు. ఈ ఒప్పందం ద్వారా భారతీయ ఎగుమతులపై ప్రభావితం అయ్యే అవకాశం ఉంది. ప్రత్యామ్నాయంగా భారతదేశానికి విస్కీ, కార్ల వంటి బ్రిటిష్ ఎగుమతులపై సుంకాలు తగ్గనున్నాయి.

-మిగతా 3 లో



## రాష్ట్రంలో నిర్వహించిన సర్వే

# చరిత్రాత్మకమైంది

### కులగణనతో బీసీల అభ్యున్నతి.. సామాజిక న్యాయం

- తెలంగాణ మెగా హెల్త్ చెకప్‌గా సీఎం అభివర్ణన
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటాం
- ప్రభుత్వానికి నివేదిక అందచేసిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి

హైదరాబాద్,

రాష్ట్రంలో జరిగిన కులగణన కేవలం డేటా సేకరణ కాదని.. ఇది తెలంగాణ మెగా హెల్త్ చెకప్‌గా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి, సామాజిక న్యాయం అమలు చేసేందుకు కులగణన ఉపయోగపడుతుందన్నారు. కులగణనపై సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని నిపుణుల కమిటీ- ఎంసీహెచ్‌ఆర్‌డీలో సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమైంది. 300 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. కులాల వారీగా -మిగతా 3 లో



## రాబోయే పదేండ్లు నేనే సీఎం..

- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి ఫైర్

హైదరాబాద్

రాబోయే పదేండ్లు నేనే ముఖ్యమంత్రిని అంటూ రేవంత్ రెడ్డి ప్రకటించుకోవడాన్ని మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అలా ప్రకటించుకోవడం కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకమని చెప్పారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చుకునేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని, అలాంటి ప్రయత్నాలను నిఖార్సయిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సహించరని ఎక్స్ వేదికగా వెల్లడించారు.రాబోయే పదేళ్లు నేనే ముఖ్యమంత్రి అని రేవంత్ రెడ్డి గారు ప్రకటించుకోవడం

-మిగతా 3 లో

## చురుకుగా నైరుతి రుతుపవనాలు

- తెలంగాణలో పలుచోట్ల వర్షాలు



హైదరాబాద్

నైరుతి రుతు పవనాల ప్రభావంతో తెలంగాణలో రానున్న రెండ్రోజులు భారీ వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణకేంద్రం సంచాలకురాలు కె.నాగరత్న తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మరో ఐదురోజులపాటు- మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. ఈ ఐదు రోజులు ఎల్లో అలర్ట్, మూడో రోజు ఆరెంజ్ హెచ్చరికలు -మిగతా 3 లో



## హైకోర్టు సిజెగా జస్టిస్ ఆపరేశ్ కుమార్ ప్రమాణం

- రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- సీఎం రేవంత్ తదితరుల హాజరు

హైదరాబాద్

తెలంగాణ హైకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్ భవన్ లో మధ్యాహ్నం 12:30 గంటలకు జస్టిస్ ఏకే సింగ్ తో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి ఛైర్మన్ సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారు, డీజీపీ, హైకోర్టు న్యాయమూర్తులు, తెలంగాణ మంత్రులు తదితరులు హాజరయ్యారు. కాగా తెలంగాణ హైకోర్టు ఏర్పాటైన తర్వాత జస్టిస్ ఏకే సింగ్ ఏడవ చీఫ్ జస్టిస్ గా నియమితులయ్యారు. త్రిపుర హైకోర్టు సీజేగా పనిచేస్తున్న ఆయన బదిలీపై -మిగతా 3 లో

## హుజూరాబాద్ అనేక

# త్యాగాలకు అడ్డా

### పదవుల కోసం ఏనాడు పార్టీ మారలేదు



- బీఆర్ఎస్ నుంచి రావడానికి అనేక కారణాలు
- అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి అనేకులు కుట్ర
- కొందరు కడుపులో కత్తులు పెట్టుకుని మాట్లాడుతారు
- ఇకనుంచి స్టేట్ ఫైట్..నో స్ట్రీట్ ఫైట్
- హుజూరాబాద్ కార్యకర్తలతో ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు

హైదరాబాద్

హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా అని బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హుజూరాబాద్ నుంచే అనేక పోరాటాలు చేశామన్నారు. కొందరు సామాజిక మధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి నుంచి బయటికి రావడానికి అనేక కారణాలు ఉన్నాయని చెప్పారు. తాను పదవుల కోసం పార్టీ మారలేదని చెప్పారు. హైదరాబాద్‌లోని శామీర్‌పేటలో హుజూరాబాద్ భాజపా కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో సీఎంగా -మిగతా 3 లో




## బ్రిక్స్‌దేశాలపై మళ్లీ నోరుపారేసుకున్న ట్రంప్..!

- బ్రిక్స్ సభ్యదేశాలపై 10శాతం ఎగుమతి పన్ను విధించే అవకాశం
- విలేకరుల సమావేశంలో ట్రంప్ హెచ్చరిక

వాషింగ్టన్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి బ్రిక్స్ పై నోరుపారేసుకున్నారు. బ్రిక్స్‌ను చిన్న సహాయం అని పేర్కొంటూనే.. డాలర్‌కు ప్రత్యామ్నాయంగా సొంత కరెన్సీని ప్రవేశపెట్టాలని చూస్తోందని వ్యాఖ్యానించారు. ట్రంప్ బ్రిక్స్ సభ్యదేశాలపై 10శాతం ఎగుమతి పన్ను విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. గత పది రోజుల్లో ట్రంప్ హెచ్చరించడం ఇది రెండోసారి. బ్రిక్స్ దేశాల్లో బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణ

-మిగతా 3 లో



## భారత్‌పై మరోసారి విషం..

- పహల్గాం ఘటనలో టీఆర్ఎఫ్ పాత్రపై రుజువులు ఉన్నాయా అని పాక్ ప్రశ్న

న్యూఢిల్లీ

పాకిస్థాన్ ప్రభుత్వం భారత్‌పై మరోసారి విషాన్ని కక్కింది. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన లష్కరే తాయిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్)ను అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించిన నేపథ్యంలో శనివారం జరిగిన పార్లమెంట్ సమావేశంలో ఆ దేశ విదేశాంగ మంత్రి ఇషాక్‌దార్ టీఆర్ఎఫ్ పూర్తిగా సమర్థిస్తున్నట్టు ప్రకటించారు. పహల్గాం ఘటనలో 26 మందిని టీఆర్ఎఫ్‌ను బలి గొన్నట్టుగా ఏమైనా రుజువులు ఉన్నాయా అని ప్రశ్నించారు.

-మిగతా 3 లో

## ఆర్థిక నేరగాళ్లా కాంగ్రెస్‌ను విమర్శించేది?




- పదేళ్లు దోపిడీ చేసిన వారికి మాట్లాడే హక్కు లేదు
- కెటిఆర్ తీరుపై మండిపడ్డ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

హనుమకొండ,

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్‌కు జైలు జీవితం తప్పదని కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు. అవినీతిలో కూరుకు పోయి, ఆర్థిక అవతవకలకు పాల్పడిన వారు అదేపనిగా ప్రభుత్వంపైనా, సిఎం రేవంత్‌పైనా విమర్శలు చేస్తే -మిగతా 3 లో

## రాజ్యసభ ముందుకు 13 బిల్లులు

- వీటిలో 8 కొత్తవి



న్యూఢిల్లీ

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో రాజ్యసభ ముందుకు 13 బిల్లులు ఆమోదం కోసం రానున్నాయి. ఈ జాబితాను రాజ్యసభ సెక్రటేరియట్ శనివారం విడుదల చేసింది. 13 బిల్లుల్లో 8 బిల్లులు కొత్తవి. మిగిలినవి ఇప్పటికే లోక్‌సభ ఆమోదించిన బిల్లులు, లేదా దిగువ సభలో ప్రవేశపెట్టిన బిల్లులు. సరుకు -మిగతా 3 లో




# జోరుగా బెల్ట్ దందా!

## పేరుకే కిరాణం అమ్మేది మద్యం...?

- విచ్చలవిడిగా కల్తీ మద్యం అమ్మకాలు
- ఊరూరా ఆటోల ద్వారా సరఫరా
- ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు అమ్మకాలు
- అక్రమంగా సిట్టింగ్‌లు..ఎక్సైజ్‌శాఖ చర్యలు శూన్యం..
- బెల్టుషాపుల నుంచి డబ్బులు వసూలు..?
- మద్య నిషేదం, నిషేదం అంటూనే..

3 పెగ్గులు, 6 గ్లాసులుగా బెల్టు షాపులు..!






**కుత్బుల్లాపూర్ జులై 19,ప్రభ:** కుత్బుల్లాపూర్ లో బెల్ట్ షాపుల దందా 'మూడు బాటిళ్లు.. ఆరు కాసులు'గా తయారైంది. అబ్కారిశాఖ అధికారు ల అండదండలతో రెచ్చిపోతున్న మద్యం మాఫియా గల్లిగల్లికో బెల్ట్ షాపు ఏర్పాటు చేస్తోంది. మంచినీళ్ల దొరకని షాపులు ఉన్నాయంటే అతిశయోక్తి కాదు గానీ, మద్యం దొరకని చోటంటూ లేకపోవడం గమనార్హం. నివాస గృహాలు, చిన్న చిన్న కిరాణా షాపుల్లోనూ కావలసినంత మద్యం దొరుకుతోంది. వైన్, బార్ షాపుల్లో సమయసారిణి ప్రకారం మద్యం లభ్యమవుతుండగా బెల్టు షాపుల్లో మాత్రం 24 గంటలు అందుబాటులో ఉంటోంది. సామాన్యులు పొద్దంతా పని చేసి సంపాదించిన సొమ్మును మద్యానికి వెచ్చిస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. కుత్బుల్లాపూర్ లో బెల్టు షాపుల ఆగడాలు ఎక్కువయ్యాయి. అనధికారిక టెండర్ ప్రక్రియలో భాగంగా గ్రామాల్లో బహిరంగంగా మద్యం అమ్మకాలకు స్థానికంగా హక్కుల దక్కించుకుంటున్నాయి. ప్రత్యేకంగా మలిగెలు అద్దెకు తీసుకుని దర్జాగా మద్యం అమ్మకాలు బహిరంగంగా సాగిస్తున్నాయి.

### బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్న అధికారులు

బెల్టు షాపులను ఎవరైనా ప్రశ్నిస్తే మీకేం భయం లేదు.. మేమున్నాం.. మేం చూసుకుంటామనే ఎక్సైజ్ అధికారులు భరోసా బెల్టు వ్యాపారులకు ఇస్తున్నాయి. బెల్టు షాపులపై అధికారులకు ఫిర్యాదు చేస్తే వారిపై చర్యలు తీసుకోవడం మాట అటుంచితే, ఫిర్యాదు చేసిన వారి పేరు వివరాలు, ఫోన్ నెంబర్ తో సహా బెల్టు షాపుల యజమానులకు అధికారులే చేరవేస్తున్నారనే ఆరోపణలున్నాయి. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ విలేజ్ వేణుగోపాలస్వామి దేవస్థానం దగ్గరలో అలాగే జీడిమెట్ల, గాజులరామారం, జగద్గిరిగుట్ట, లలో కొనసాగుతున్న ఓ బెల్టు షాపులో అక్రమ మద్యం అమ్మకాలపై ఓ మీడియా జర్నలిస్టు వార్త రాస్తే బెల్టు వ్యాపారి తన అనుచరులతో జర్నలిస్టు ఇంటి మీదికి వచ్చి దాడికి దిగిన సంఘటనలు ఉన్నాయి. అధికారుల అండతో పాటు బెల్టు షాపుల నిర్వాహకులకు గ్రామ కమిటీలు కూడా కొండంత అండగా నిలబడుతుండటంతో బెల్టు బాబులు అడ్డగోలుగా హవా చెలాయిస్తున్నారనే ఆరోపణలున్నాయి.

### అధిక ధరలకు విక్రయాలు

మేడ్చల్ జిల్లాలోని అన్ని గ్రామాలలో బెల్ట్ షాపులు ఉన్నాయి. హోటళ్లు, కిరాణ షాపులు సొంత ఇంట్లో కేంద్రంగా కొనసాగుతున్నాయి. వీటిలో మద్యం ధరలను పెంచి అమ్ముతుంటారు. క్వార్టర్ నుంచి ఫుల్బాటిళ్ల వరకు ధరలు ఇష్టానుసారంగా పెంచారు. ప్రతీ బాటిల్పై రూ.30 నుంచి రూ.200 వరకు బ్రాండ్ను బట్టి ధరలు పెంచి అమ్ముతున్నారు. ఇలా ధరలు పెంచి అమ్మడంతోనే వారికి లాభాలు వస్తుంటాయి. బెల్టాపు నిర్వాహకుల వద్ద వైన్స్ షాపుల నిర్వాహకులు నెలకు రూ.2వేల చొప్పున వసూలు చేసి నెలనెలా స్థానిక పోలీస్టేషన్లలో ఒక్కో షాపు నుంచి రూ.15వేల నుంచి రూ.20వేల వరకు మామూళ్లు అందిస్తున్నారనే ఆరోపణలున్నాయి. అలాగే ఎక్సైజ్ అధికారులకు సైతం నెలకు రూ. 15వేల చొప్పున షాపు తనిఖీలకు వచ్చిన ప్రతిసారి మామూళ్లు ఇస్తున్నారనే ఆరోపణలున్నాయి. మొత్తానికి బెల్టాపుల నిర్వహణ మామూళ్ల మత్తులో సాగుతున్నాయి. ఎక్సైజ్ అధికారులు అప్పుడప్పుడు బెల్ట్ షాపులపై దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నా.. ప్రభుత్వానికి లిక్కర్ అమ్మకాల ద్వారా ఆదాయం వస్తుందనే సాకుతో చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు.



# రాష్ట్రంలో నిర్వహించిన సర్వే చరిత్రాత్మకమైంది

(మొదటి తరువాయి)

వెనుకబాటుతనాన్ని విశ్లేషించిన కమిటీ-.. కొత్త పాలసీలతో పాటు ప్రస్తుత విధానాలను మెరుగుపరిచేందుకు అవసరమైన సూచనలను నివేదికలో పొందుపర్చింది. కమిటీ సూచనలపై కేబినెట్‌లో చర్చించి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోనుంది. వెనుకబాటుతనంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య తేడాలు, వాటికి కారణాలను కూడా అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన సర్వే చరిత్రాత్మకమైందని.. దేశానికి రోల్ మోడల్‌గా మారుతుందని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. రాష్ట్రంలో చేపట్టిన కులగణనను అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన స్వతంత్ర నిపుణుల కమిటీ- ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పించింది. ఎంసీహెచ్ఆర్డీలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో ఇండిపెండెంట్ ఎక్స్పర్ట్ వర్కింగ్ గ్రూప్ చైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలోని నిపుణులు సమావేశమయ్యారు. సీఎంతో పాటు- డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు సిఎం ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సాంఘిక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఈ.శ్రీధర్, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ. శరత్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వర్కింగ్ గ్రూప్ ఛైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కంచె అయిలయ్య, సభ్యులు ప్రొఫెసర్ శాంతా సిన్హా, ప్రొఫెసర్ హిమాన్షు, డా. సుఖదేవ్ తొరాట్, నిఖిల్ డే, ప్రొఫెసర్ భాంగ్య భూక్య, ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి, ప్రొఫెసర్ జీన్ డ్రెజ్, ప్రొఫెసర్ థామస్ పికెట్టి, ప్రవీణ్ చక్రవర్తి, సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి ఈ సందర్భంగా తమ నివేదికను అందించారు. ఈ సర్వే సైంటిఫిక్ అని నిరూపిత మైందని, తెలంగాణ నిర్వహించిన సర్వే చరిత్రాత్మకమని, దేశానికి రోల్ మోడల్ గా మారుతుందని నిపుణుల కమిటీ- అభిప్రాయపడింది. నిపుణుల కమిటీ- సమర్పించిన నివేదికలోని అంశాలను, సూచనలను కేబినెట్ లో చర్చించి ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటు-ంది. సామాజిక న్యాయం, అన్ని వర్గాల సాధికారత లక్ష్యంగా దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, కుల సర్వేను నిర్వహించింది. మొదటి దశలో 2024 నవంబర్ 6వ తేదీ నుంచి డిసెంబర్ 25వ తేదీ వరకు 50 రోజుల పాటు- రాష్ట్రమంతటా సర్వే నిర్వహించింది. రాష్ట్రంలో ఉన్న మొత్తం జనాభాకు చెందిన సమాచారం సేకరించేందుకు ప్రతి జిల్లాలో ప్రతి 150 కుటుంబాలను ఒక బ్లాక్ గా ఎంచుకుంది. ఒక్కో బ్లాక్ కు ఒక ఎన్యుమరేటర్ను, ప్రతి 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్వైజర్ను నియమించింది. రాష్ట్రవ్యాప్తంగా 1,03,889 మంది ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లతో శాస్త్రీయంగా సర్వే చేయించింది. మొదటి విడతలో రాష్ట్రంలో రాష్ట్రంలో 96.9 శాతం కుటు-ంబాలను సర్వే చేసి ఆయా కుటుంబాల వివరాలను 36 రోజుల్లో డేటా ఎంట్రీ- చేయించింది. మొదటి దశలో హౌస్ లిస్టింగ్ చేసిన కుటు-ంబాలు కొన్ని వేర్వేరు కారణాలతో సర్వేలో తమ వివరాలు నమోదు చేయకపోవటంతో ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు రెండో విడతలో వివరాల నమోదుకు అవకాశం కల్పించింది. మీ సేవా కేంద్రాలు, జీహెచ్ఎంసీ, ఎంపీడీవో ఆఫీసులు, వెబ్సైట్ ద్వారా తమ వివరాలకు నమోదు చేయించింది. ఈ సర్వే వివరాల నివేదికను ప్రభుత్వం అసెంబ్లీకి సమర్పించింది. సర్వే ఫలితాలను అధ్యయనం చేసి విధాన నిర్ణయాలను రూపొందించేందుకు వీలుగా సర్వే డేటాను విశ్లేషించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జి సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలో 11 మంది సభ్యులతో స్వతంత్య్ర నిపుణుల వర్కింగ్ గ్రూప్ను ఏర్పాటు చేసింది. సర్వే ఫలితాలను విశ్లేషించి వివరణాత్మక నివేదికను అప్పగించే బాధ్యతను ఈ నిపుణుల కమిటీకి అప్పగించింది. వివిధ దఫాలుగా సమావేశాలు జరిపిన కమిటీ- డేటాను సేకరించిన పద్ధతి నిశితంగా ఉందని గుర్తించింది. ప్రభుత్వ విధానాల రూపకల్పనతో పాటు- ఇప్పుడు అమల్లో ఉన్న విధానాలను మెరుగుపరిచేందుకు, సామాజిక న్యాయం, సామాజిక సాధికారత మరియు వెనుకబడిన బలహీనవర్గాల వర్గాల అభ్యున్నతిని మెరుగుపరిచేందుకు సహాయపడుతుందని సూచించింది.

# హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా

(మొదటి తరువాయి)

ఉన్న కేసీఆర్‌కు నా నిర్ణయాలు మొహమాటం లేకుండా చెప్పాను. గతంలో హుజూరాబాద్ ఉపఎన్నికల్లో ప్రజల ఆత్మగౌరవం గెలిచింది. నేను అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా. గతంలో హుజూరాబాద్ అసెంబ్లీ ఎన్నికల్లో నా ఓటమికి చాలా మంది కుట్రలు చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నా అడుగు పడని గ్రామాలు లేవు. నేను పోరాటాలు చేస్తే కరీంనగర్ ప్రజలు అండగా ఉండేవారు. హుజూరాబాద్ గడ్డలో ప్రతి గ్రామంలోని వార్డు సభ్యుడిని గెలిపిస్తామని ఈటల తెలిపారు. కార్యకర్తలకు అండగా ఉంటానని, వారిని కడుపులో పెట్టుకుని కాపాడు కుంటానని అన్నారు. ఇదే సందర్భంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌కి పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. హుజురాబాద్‌లో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శామీర్‌పేట్‌లోని ఈటెల రాజేందర్ ఇంటికి శనివారం కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి రాజేందర్ మాట్లాడారు. హుజురాబాద్ తెలంగాణ ప్రతీకకు అడ్డా అని ఉద్ఘాటించారు. ఇక నుంచి అక్కడ స్టేట్ ఫైట్ ఉంటుందని.. స్ట్రీట్ ఫైట్ మాత్రం ఉండదని స్పష్టం చేశారు. రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలను దాటి తాను ముందుకు వచ్చానని చెప్పుకొచ్చారు. అప్పుడు కేసీఆర్ తన విషయంలో చేసింది అదేనని గుర్తుచేశారు. అయినా హుజురాబాద్ బిడ్డలు తనను కాపాడుకున్నారని ఉద్ఘాటించారు. తాను అలాగే వారిని కాపాడుకుంటానని మాటిచ్చారు. దక్షిణ భారతదేశంలో తన నియోజకవర్గానికి నేరుగా వచ్చి ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమావేశం పెట్టారని ఎంపీ ఈటెల రాజేందర్ గుర్తుచేశారు. శత్రువుతో కొట్లాడవచ్చు కానీ కడుపులో కత్తులు పెట్టుకొనే వారితో పోరాటం చేయలేమని విమర్శించారు. భారతీయ జనతా పార్టీలో అన్నిరకాల అంశాలని పరిగణనలోకి తీసుకుంటారనే ఈ పార్టీలో చేరానని చెప్పుకొచ్చారు. తెలంగాణలో తాను తొక్కని ఇంటి గడప లేదని.. తనకు తెలియని వారు లేరని... బీసీ బిడ్డగా తాను మంత్రి పదవులు పొందానని గుర్తుచేశారు. వీరుడు ఎక్కడ భయపడడు. హుజురాబాద్ గడ్డ మీద తన ప్రతి అనుచరుడు ఉంటారని వెల్లడించారు. తన సర్పంచులు, ఎంపీటీసీలు, తన వార్డ్ మెంబర్లు కూడా ఉంటారని తెలిపారు. దేశ ప్రధాని వ్యక్తుల కోసం కాకుండా వ్యవస్థ నిర్మాణం కోసం పని చేస్తున్నారని చెప్పారు. మనమంతా దేశ ధర్మం కోసం కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో కొంతమంది ఉంటారని.. ఇతరులను ఎదగనివ్వకుండా చేయడమే వాళ్ల పని విమర్శించారు. కచ్చితంగా హుజురాబాద్ వస్తా.. మీ వెంట ఉంటానని హామీ ఇచ్చారు. తనను ఏడుసార్లు గెలిపించారని... ఎవరికీ భయపడేది లేదని రాజేందర్ స్పష్టం చేశారు. రాజకీయాల్లో చిన్న మనస్కులు, కురుస మనస్తత్వం ఉన్న వాళ్లు ఉంటారని తెలిపారు. వాళ్లు కడుపులో కత్తులు పెట్టుకొని ఉంటారుని.. అలాంటిది వారితో యుద్ధం చేయడం కష్టమే కానీ ఎదురెళ్లి నిలబడాలని చెప్పుకొచ్చారు. ఇక నుంచి హుజురాబాద్‌లో ప్రతి మండలానికి ఒక కార్యాలయం ఉంటుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రులు రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ,కేసీఆర్ లాంటి వాళ్లతో తాను కొట్లాడానని గుర్తుచేశారు. సముద్రంలో తుఫాన్ వచ్చే ముందు సైలెంట్‌గా ఉంటదని చెప్పుకొచ్చారు. తన లాంటి వాళ్లు మాట్లాడితే సమాజం రియాక్ట్ అవుతుందని.. తాను ప్రజల నుంచి వచ్చిన వాడినని, ప్రజలే తనకు న్యాయ నిర్ణేతలని ఈటెల స్పష్టం చేశారు.

# ఆర్థిక నేరగాళ్లా కాంగ్రెస్‌ను విమర్శించేది?

(మొదటి తరువాయి)

సహించేది లేదని హెచ్చరించారు. కెటిఆర్ తీరు మార్చుకోకపోతే తగిన బుద్ధిచెబుతామని కాంగ్రెస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హెచ్చరించారు. వరంగల్‌కు ఇచ్చిన హామీలను మరిచిన దొంగ కేటీఆర్ అని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసే అభివృద్ధి కేటీఆర్‌కి కనిపించడం లేదా... కళ్లు కనిపించకపోతే డాక్టర్ వద్దకు తీసుకుపోతానని నాయిని రాజేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. శనివారం హనుమకొండలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ తదితరులు రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్లలో తెలంగాణకు ఏం చేశారని ప్రశ్నించారు. పదిమంది లంపెన్ గ్యాంగులతో కేటీఆర్.. కాంగ్రెస్ నేతలపై దాడులకు దిగుతున్నారని నాయిని రాజేందర్ రెడ్డి ఆరోపించారు . తాము తలచుకుంటే రోడ్లపై కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు తిరగలేరని హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శిస్తే చూస్తు ఊరుకోమని వార్నింగ్ ఇచ్చారు. రేవంత్‌రెడ్డికి సీఎం పదవి రాకముందు దూకుడుగా ఉండేవాళ్లమని... ఇప్పుడు తమ చేతులని హై కమాండ్ కట్టేస్తోందని చెప్పుకొచ్చారు. బీజేపీతో బీఆర్ఎస్ పొత్తుపై మీ చెల్లె కవిత చెప్పింది నిజం కాదా అని ఎమ్మెల్యే నాయిని ప్రశ్నల వర్షం కురిపించారు. మాజీమంత్రి కేటీఆర్ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని కాంగ్రెస్ వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు విమర్శించారు. శవాలపై పేలాలు ఏరుకునే రకం కేటీఆర్ అని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి జోలికి వస్తే ఊరుకోమని హెచ్చరించారు. కేటీఆర్ ఆర్థిక నేరస్తుడని.. ఆయన కుటుంబం అంతా నేరపూరితమైందని ఆరోపించారు. మాజీ మంత్రి ఆర్కే రోజా రొయ్యల పులుసుకు మీ నాన్న కేసీఆర్ అలవాటు- పడితే.. నువ్వు లెగ్గులు,పెగ్గులకు అలవాటు పడ్డావని ఎద్దేవా చేశారు.

# రాజ్యసభ ముందుకు 13 బిల్లులు

(మొదటి తరువాయి)



రవాణా బిల్లులు, సముద్రం ద్వారా వస్తువులను రవాణా చేసే బిల్లు, కోస్టల్ షిప్పింగ్ బిల్లులను ఇదివరకే లోక్‌సభ ఆమోదించింది. వీటిని ఇప్పుడు రాజ్యసభలో ఆమోదం కోసం జాబితాలో చేర్చారు. అలాగే గోవా రాష్ట్ర అసెంబ్లీ నియోజకవర్గాలలో షెడ్యూల్డ్ తెగల ప్రాతినిధ్య పునర్వ్యవస్థీకరణ బిల్లు, ఆదాయపు పన్ను బిల్లులను లోక్‌సభలో ఇప్పటికే ప్రవేశపెట్టారు.. ఆ బిల్లులను కూడా వర్షాకాల సమావేశాల్లో రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. ఇవి కాకుండా మరో 8 కొత్త బిల్లులను రాజ్యసభలో ప్రవేశపెట్టేందుకు సిద్ధం చేశారు. ఆ బిల్లులు..1. మణిపూర్ వస్తువులు, సేవల పన్ను సవరణ బిల్లు, 2. జన్ విశ్వాస్ నిబంధనల సరవణ బిల్లు, 3. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సరవణ బిల్లు, 4. పన్ను చట్టాల సవరణ బిల్లు, 5. జియోహెరిటేజ్ సైట్స్, జియో రెలిక్స్ సంరక్షణ, నిర్వహణ బిల్లు
6. గనులు, ఖనిజాభివృద్ధి, నియంత్రణ సవరణ బిల్లు, 7. నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్లు, 8. జాతీయ డోపింగ్ నిరోధక సవరణ బిల్లు.

# భారత్‌పై మరోసారి విషం..

(మొదటి తరువాయి)

ఉంటే చూపించాలని భారత్‌తో సహా అమెరికాను కోరుతున్నట్టు తెలిపారు. అమెరికా టీఆర్‌ఎఫ్‌ను అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థగా పరిగణించడాన్ని ఆయన తప్పుబట్టారు.

### బ్రిటన్, మాల్దీవులలో

# ప్రధాని టూర్

(మొదటి తరువాయి)

**25న మాల్దీవులకు..**

25-26 తేదీల్లో ప్రధాని మాల్దీవుల్లో పర్యటించనున్నారు. గతేడాది ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు దెబ్బతిన్నాయి. ప్రధానిపై మాల్దీవుల మంత్రులు నోరుపారేసుకున్నారు. దీంతో భారతీయ టూరిస్టులు.. మాల్దీవులు వెళ్లేందుకు నిరాకరించారు. ఈ నష్టాన్ని గుర్తించిన మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు దిగొచ్చారు. గతేడాది ఢిల్లీలో జరిగిన మోదీ ప్రమాణస్వీకారానికి మాల్దీవుల అధ్యక్షుడు హాజరయ్యాడు. మొత్తానికి రాజకీయ ఉద్రిక్తతల తర్వాత భారత ప్రధాని మాల్దీవుల్లో పర్యటించడం ఇదే తొలిసారి. అంతేకాకుండా మొహమ్మద్ ముయిజ్జు మాల్దీవుల అధ్యక్షుడు అయ్యాక మోదీ పర్యటించడం కూడా ఇదే ప్రథమం.

# రాబోయే పదేండ్లు నేనే సీఎం..

(మొదటి తరువాయి)

కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకం. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ లో అధిష్ఠానం ఆదేశాల మేరకు, ప్రజాస్వామ్యబద్ధంగా ముఖ్యమంత్రి ఎన్నిక ఉంటుంది. తెలంగాణ కాంగ్రెస్ ను వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చుకునే ప్రయత్నాలను నిఖార్సయిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సహించరు.' అంటూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి ట్వీట్ చేశారు.

# చురుకుగా నైరుతి రుతుపవనాలు

(మొదటి తరువాయి)

జారీ చేసినట్లు చెప్పారు. తెలంగాణలోని వికారాబాద్, రంగారెడ్డి, ములుగు, భద్రాద్రి, జయశంకర్, జిల్లాలకు భారీ వర్ష సూచన ఉన్నట్లు తెలిపారు. ఈ ఏడాది షెడ్యూల్ కంటే ముందుగానే నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించినప్పటికీ ఆశించిన వర్షాలు కురవలేదు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు విత్తనాలు వేసి వర్షం కోసం ఎదురుచూశారు. వర్షాలు కురవాలని పూజలు చేశారు. ఎట్టకేలకు వరుణ దేవుడు కరుణించాడు. తెలంగాణలో కుండపోత వానలు కురుస్తున్నాయి. శుక్రవారం అత్యధిక వర్షపాతం నమైదైంది. ఆకాశానికి చిల్లుపడినట్లుగా కుండపోత వానలు కురిశాయి. రోడ్లు కాలువలను తలపించాయి. లోతట్టు- ప్రాంతాలు జలమయమయ్యాయి. చెరువులు, కుంటలు జలకళను సంతరించుకుంటున్నాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ గుడ్ న్యూస్ అందించింది. తెలంగాణలో ఇక విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. నైరుతి రుతుపవనాలు తిరిగి యాక్టివ్ అయినట్లు- తెలిపింది. మరో రుతుపవన ద్రోణి ఏర్పడే అవకాశం ఉందని.. మరో ద్రోణి ఏర్పడితే భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. రాబోయే నాలుగు రోజుల పాటు- తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురువనున్నట్లు- తెలిపింది. ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న రుతుపవన ద్రోణి.. దక్షిణ కోస్తా మీదుగా కొనసాగుతున్న ఉపరితల చక్రవహాక ఆవర్తనం.. నేడు తెలంగాణ తీరానికి దగ్గరగా ద్రోణి.. దక్షిణ తెలంగాణ జిల్లాల్లో నేడు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. భారీ వర్షాలు కురిసే అవకాశం.. ఉండడంతో హైదరాబాదీలు అలెర్ట్ గా ఉండాలని ఐఎండీ సూచన.. జీహెచ్ఎంసీ.. డీఆర్ఎఫ్ తో పాటు- సంబంధిత అధికారులను అలెర్ట్ చేసింది.

# బ్రిక్స్‌దేశాలపై మళ్లీ నోరుపారేసుకున్న ట్రంప్..!

(మొదటి తరువాయి)

ఆఫ్రికా ఉన్నాయి. వైట్ హౌస్‌లో జరిపిన విలేకరుల సమావేశంలో ట్రంప్ మాట్లాడారు. 'జీనియస్ యాక్ట్' అనే మొదటి క్రిప్టోకరెన్సీ బిల్లుపై సంతకం చేసిన కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ ఈ బిల్లు స్టేబుల్ కాయిన్ క్రిప్టోకరెన్సీకి నియంత్రణ చట్రాన్ని అందిస్తుందన్నారు. జులై 6-7 తేదీల్లో రియో డిజెనెరోలో బ్రిక్స్ సమ్మిట్ జరిగిన విషయం తెలిసిందే.అయితే, ఈ సమ్మిట్‌లో బ్రిక్స్ దేశాలు కీలక ప్రకటన చేశాయి. ప్రపంచ వాణిజ్య సంస్థ నియమాలకు విరుద్ధంగా అమెరికా పన్నులు పెంచడంతో ప్రపంచ వాణిజ్యానికి ప్రమాదం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఆ మరుసటి రోజే ట్రంప్ అమెరికాకు ముప్పు తలపెట్టేందుకు బ్రిక్స్‌ను స్థాపించారని.. డాలర్‌ను బలహీనపరిచేందుకు ఆ దేశాలు ప్రయత్నిస్తున్నాయని.. ఆ దేశాలన్నీ పదిశాతం పన్నులుంటాయని హెచ్చరించారు. తాజాగా ట్రంప్ మరోసారి ఈ అంశంపై స్పందించారు. 'బ్రిక్స్ దేశాలు సమావేశమైతే చాలా మంది దేశాధినేతలు పన్నుల భయంతో ఆ సమావేశానికి హాజరుకాలేదు. ఇది ఆశ్చర్యకరమైన విషయం. నాతో ఉంటే, డాలర్ బలహీనపడదు. నేను డాలరు దిగజారకుండా ఉంచుతా'నన్నారు. ఇదిలా ఉండగా.. భారత-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం పై 5వ దశ చర్చలు 17న వాషింగ్టన్‌లో ముగిశాయి. ఈ చర్చలకు భారత ప్రధాని ప్రధాన ప్రతినిధి, వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ నేతృత్వం వహించారు.

# హైకోర్టు సిజెగా జస్టిస్ ఆపరేశ్ కుమార్ ప్రమాణం

(మొదటి తరువాయి)

తెలంగాణకు వచ్చారు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టుకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన జస్టిస్ సుజయ్ పాల్ కోల్ కతా హైకోర్టుకు బదిలీ అయ్యారు. జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ 1965 జులై 7న జన్మించారు. ఆయన ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్ బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు ఉత్తర ప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా పని చేశారు. 2001 లో జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012 జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార్ఖండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ- ఎగ్జిక్యూటివ్ చైర్మన్ గా 2022 నుంచి 2023 వరకు జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు. 2023 ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు సీజేగా పదోన్నది పొందగా తాజాగా ఆయనను తెలంగాణ హైకోర్టుకు సీజేగా నియమిస్తూ కొలీజియం సిఫార్సు చేసింది. ఈ సిఫార్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు.

# ప్లాస్టిక్ తో పర్యావరణానికి ముప్పు

-ప్లాస్టిక్ నిర్మూలన అందరి బాధ్యత
-చేయి చేయి కలుపుదాం ప్లాస్టిక్ నిర్మూలిద్దాం
-అందరి భాగస్వామ్యంతోనే ప్లాస్టిక్ నిర్మూలన సాధ్యం
-స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం.
- తోటపల్లి తపాల శాఖ ఎస్పీఎం ప్రశాంత్, తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ డైరెక్టర్ వెంకట్





**ఎటపాక: జులై 19 ( ప్రభ):** మండల పరిధిలోని తోట పల్లి గ్రామం లో ప్లాస్టిక్ నిర్మూలన పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్లాస్టిక్ నిర్మూలనలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్లాస్టిక్ వినియోగంతో సమస్త జీవకోటికి తీరని నష్టం వాటిల్లుతుందని తోటపల్లి తపాల శాఖ ఎస్పీఎం ప్రశాంత్, తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ డైరెక్టర్ వెంకట్ అన్నారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం లో భాగంగా శనివారం మండలంలోని తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ ప్రిన్సిపల్ రాజ్య లక్ష్మీ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిథిగా ఎస్పీఎం ప్రశాంత్ పాల్గొన్నారు. భాగంగా ప్ల కార్డులతో ఎస్బిఐ, పోస్టు ఆఫీసు మీదుగా ప్రధాన రహదారిపై ర్యాలీ చేపట్టారు. ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొట్టాలని స్లోగన్ ఇస్తూ అవగాహన కల్పించారు. తపాల శాఖ వద్ద మానవ హారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రశాంత్, వెంకట్ లు మాట్లాడుతూ ప్రకృతి లోని అన్నీ జీవులకు ప్లాస్టిక్ తో నష్టం వాటిల్లుతుందన్నారు. మనం స్వప్రయోజనం కోసం ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువులు మనతో పాటు ఇతర జీవాలకు హాని కలిగిస్తున్నాయన్నారు. ప్లాస్టిక్ వస్తువులకు బదులు వేరే వాటిని ఉపయోగించలన్నారు. గృహ అవసరాలకు నిత్యం ప్లాస్టిక్ వస్తువులను తీసుకు రావడం పరిపాటిగా మారిందన్నారు. బాధ్యతా యుతంగా వ్యవహరిస్తే ప్లాస్టిక్ మహమ్మారి అంతం అవుతుందన్నారు. ఇందులో విద్యార్థులు తయారు చేసిన చార్టు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ర్యాలీ ఆద్యంతం ఆకర్షణీయంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ సత్య మల్లికా, ఖాసీం, శ్రీనివాసరావు, జ్యోత్స్న, సంధ్య, ప్రసన్న, అప్పాజీ, నాగేంద్రమ్మ, నమ్రత, కృపా, ఇమాన్సి, శివాని, వాసవి, దివ్య, వెంకటలక్ష్మి, శ్రీను, శివ దేవి తదితరులు పాల్గొన్నారు.

# సురారం లోని నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ లో భక్తి శ్రద్ధలతో వైభవంగా బోనాల ఉత్సవాలు






**కుత్బుల్లాపూర్ జులై 19,ప్రభ:** సూరారం విలేజ్ నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ లో బోనాల ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, విద్యార్థులు పోతురాజు వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. అలాగే పల్లకీ ఊరేగింపు, సంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ఆవరణ సంప్రదాయ అలంకరణలతో కళకళలాడింది. పాఠశాల కరస్పాండెంట్ ఎం.వై. రాజేష్ కుమార్ మాట్లాడుతూ సాంప్రదాయాలు, సంస్కృతి, మానవ విలువలు విద్యార్థుల్లో పెంపొందించడమే మా లక్ష్యం. పిల్లలు పాఠశాలలో విద్యా బోధనతో పాటు మన సంస్కృతిని అభివృద్ధి చేసుకోవాలని కోరుకుంటున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని వేడుకను విజయవంతంగా నిర్వహించారు.

# కొల్లాపూర్‌లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహ స్పీచ్ పాయింట్స్










**హైదరాబాద్ జులై 19,ప్రభ:** విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన విద్య, వైద్యం అయినా, యువతకు ఉద్యోగాలైనా, రైతుల సంక్షేమమైనా, మహిళా సాధికారత అయినా, బీసీ, ఎస్సీ, ఎస్టీలకు సామాజిక న్యాయమైనా కాంగ్రెస్‌తోనే సాధ్యం రాష్ట్రంలోని బాలబాలికలు అందరికీ ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు ప్రతి నియోజకవర్గంలో, అన్ని రకాల సదుపాయాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నాం. ఈరోజు కొల్లాపూర్‌లో సుమారు 200 కోట్ల వ్యయంతో స్కూల్ నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి గారి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్నాం. ఇది కేవలం ఒక భవనానికి శంకుస్థాపన కాదు.. దేశ భవిష్యత్తును నిర్మించే భావితరాలను తయారు చేసే విద్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన.. ఇక్కడ చదువుకునే విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని ఆకాంక్షిస్తున్నాను. .కేవలం విద్య మాత్రమే కాదు.. యువతకు ఉద్యోగాలు ఇవ్వడంలోనూ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకెళు_న్నది. గత 18 నెలల్లో యువతకు 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలను ఇచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి ది.. రాబోయే రోజుల్లో మరో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం. సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళల ఆర్థిక స్వావలంభన, సాధికారతకు కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి అనేక కార్యక్రమాలు చేపట్టింది ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే మహిళా సంఘాలకు పావలా రుణాల పథకాన్ని ప్రారంభించాం.. ఆ తర్వాత రూ.20 లక్షల వరకూ వడ్డీలేని రుణాలు అందించాం..నాడు మహిళలు తీసుకున్న రుణాలకు, ప్రభుత్వమే వడ్డీలు చెల్లించింది. గత ప్రభుత్వం తొమ్మిదన్నర సంవత్సరాలు పాలించి వడ్డీలేని రుణాలు ఎందుకు ఇవ్వలేదో మహిళలు ఆలోచన చేయాలి.. మహిళలకు బీమా పథకాలు ఎందుకు అమలు చేయలేదో ప్రశ్నించుకోవాలి..మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే, ఇందిరమ్మ రాజ్యంలో మహిళల కోసం ఇందిరా మహిళా శక్తి పాలసీని ప్రారంభించుకుని, మహిళలను ఆర్థికంగా ఎదిగేలా తోడ్పాటును అందిస్తున్నాం. మన రాష్ట్రంలో ఏ గ్రామానికి పోయినా ఇందిరమ్మ పంచిన ప్రభుత్వ భూములు, ఇండ్లు, ఇంటి స్థలాలు కనిపిస్తయి.. ఇందిరమ్మ స్ఫూర్తితో మహిళల సంక్షేమం కోసం ప్రయత్నం చేస్తున్నాం. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇవ్వడంతో పాటు, రూ.10 లక్షల ప్రమాద బీమా పథకాన్ని అమలు చేస్తున్నాం. 30 ఏండ్ల ఎస్సీ వర్గీకరణ ఆకాంక్షను నెరవేర్చిన ఘనత మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారిది.. ఎస్సీ వర్గీకరణ ఎవరికీ వ్యతిరేకమో కాదు.. షెడ్యూల్డ్ కులాలు అన్నింటికీ సమాన అవకాశాలు..బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి, సామాజిక న్యాయ సాధనలో మరో అడుగు ముందుకేస్తున్నాం. బాపు చూపిన మార్గంలో.. బాబా సాహేబ్ అందించిన రాజ్యాంగ స్ఫూర్తితో సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో ముందుకు తీసుకెళు_న్నాం. విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన విద్య అయినా, యువతకు ఉద్యోగాలైనా, రైతుల సంక్షేమమైనా, మహిళా సాధికారత అయినా, బీసీ, ఎస్సీ, ఎస్టీలకు సామాజిక న్యాయమైనా కాంగ్రెస్‌తోనే సాధ్యం అని అన్నారు.

# పటిష్ఠ భద్రత.. నేరాల నియంత్రణకై సీసీ కెమెరాల ఏర్పాటు..






**కూకట్ పల్లి జులై 19,ప్రభ:** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ప్రత్యేక పాత్ర పోషిస్తాయని, నేరస్తులను గుర్తించటంలో సిసిటీవీలు కీలకమని వాటిని అందరూ తమ సముదాయాలలో ఏర్పాటు చేసుకోవాలని బాలానగర్ సీఐ నర్సింహా రాజు సూచించారు. శనివారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని గిరీనగర్ లోని శ్రీ సాయి విద్యానికేతన్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన 27 సీసీ కెమెరాలతోపాటు కమాండ్ కంట్రోల్ రూమ్ ని స్కూల్ ఆవరణలో సిబ్బందితో కలిసి సీఐ నర్సింహా రాజు ప్రారంభించారు. ఈ సందర్బంగా సీఐ రాజు మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని, లా అండ్ ఆర్డర్ నిర్వహణలో సీసీ కెమెరాలు కీలకమని సీఐ నర్సింహా రాజు పేర్కొన్నారు. సీసీ కెమెరాల ద్వారా చాలావరకు నేరాలు తగ్గుతున్నాయన్నారు. దొంగతనాలు పాల్పడేవాళ్లు కూడా భయపడుతారన్నారు. ఏదైనా ఘటన జరిగినప్పుడు నిందితుల గుర్తింపులో సీసీ కెమెరాలు కీలకంగా ఉంటున్నాయన్నారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకొచ్చిన శ్రీ సాయి విద్యానికేతన్ హై స్కూల్ సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండంట్ శ్రీకాంత్, టీచర్లు, పోలీస్ సిబ్బంది ఇఫ్తాకార్, శ్రీనివాస్ రెడ్డి, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కార్మిక గనుల శాఖ మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన అల్లాడి పాల్ రాజ్ దేగల వంశీ..



**భద్రాచలం: జులై 19 ( ప్రభ):** హైదరాబాదులో తెలంగాణ కార్మిక గనుల శాఖ మంత్రి గా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ని వారి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించిన భద్రాద్రి జిల్లా మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ ముంపు మండలాల ఇంచార్జ్ దేగల వంశీ, ప్రధాన సమస్యలు అయినా మన భద్రాచలం అభివృద్ధి గురించి మరియు విభజన ప్రక్రియలో భాగంగా కోల్పోయిన భద్రాచలం కి ఆనుకొని ఉన్న ఆ ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కలిపే విధంగా ముఖ్యమంత్రి గారి దృష్టికి రాహుల్ గాంధీ గారి దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా తెలంగాణ లో కలపాలని దక్షిణ అయోధ్య గా పిలువబడే భద్రాచలం అభివృద్ధికి బాటలు వేయాలని మంత్రి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది దానికి మంత్రి సానుకూలంగా స్పందించి నేను ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి రాహుల్ గాంధీ దృష్టికి తీసుకువెళ్తానని సాధ్యమైనంత త్వరగా ఆ ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణ లో కలిపే విధంగా భద్రాచలం అభివృద్ధి కోసం సహాయ పడతానని హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో నక్కా సందీప్, దేగల సన్నీ తదితరులు పాల్గొన్నారు..
'

# 1,09,000రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి అందచేత




**కూకట్ పల్లి జులై 19,ప్రభ:** బాలనగర్ కి కి చెందిన 1) రాచూరి సంధ్యారాణి w/o రాచూరి విజయకుమార్ 59,000 రూపాయల చెక్కు, 2) అల్లాపూర్ కి చెందిన చంద్రమౌళి s/o లేట్ కే సంగప్ప 50,000 రూపాయల చెక్కులు మంజూరైనవి కూకట్ పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ 1,09,000/- రూపాయలు మంజురు అయినవి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా మూసాపేటలోని హేమదుర్గ భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం రోజున అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, తూము వేణు, మస్తాన్ రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కి మరియు కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# జిహెచ్ఎంసి కార్మికులకు పరిశుభ్రత పరిరక్షణ కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాధవరం



**కూకట్ పల్లి జులై 19,ప్రభ:** ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో శనివారం జిహెచ్ఎంసి కార్మికులకు వ్యక్తిగత పరిశుభ్రత పరిరక్షణ కిట్లను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి రక్షణ కవచంలా పారిశుధ్య కార్మికులు ఉంటారు అనడంలో అతి శయోక్తి లేదని వారు కూడా ఆయురారోగ్యాలతో ఉంటేనే మనం బాగుంటామని వారి వ్యక్తిగత పరిశుభ్రత కోసం ఈ కిట్లను అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ , ఎస్ ఎస్ మానో రెడ్డి, ఎస్ ఆర్ పి వినయకాంత్ , ఎస్ ఎఫ్ వికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక చొరువతో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో అభివృద్ధి పనులకు 75 కోట్ల నిధులు మంజూరు





**కుత్బుల్లాపూర్ జులై 19,ప్రభ :**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి పనుల కొరకు 75 కోట్ల నిధులు మంజూరు అయిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పత్రిక సమావేశం ద్వారా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజల తరుపున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లోని డివిజన్లలో వార్డులలో దశలవారీగా అభివృద్ధి పనులు చెప్పాడుతామని హామీ ఇచ్చారు.ప్రజల ఆరోగ్యం కోసం పలు పార్కుల లలో పెన్ జిమ్ల ఏర్పాటుతో పాటు వాకింగ్ ట్రాక్లు అలాగే, అన్ని డివిజన్లలో మురుగు కాలువలు, సీసీ రోడ్లు, పలు పార్కులు ప్రజలకు అందుబాటులోకి , మరికొన్ని పార్కుల సుందరీకరణ పనులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం యాదవ్, రాంచందర్ నాయక్,కృష్ణమరాజు, లింగాల గంగాధర్, సురేంద్ర కుమార్ యాదవ్, వర్మ రాజు, ప్రేమ్ కుమార్, సుబ్బు, యుగంధర్ రెడ్డి, పవన్, వీరబాబు, రఘు, పి వేమారెడ్డి పాల్గొన్నారు .

## నిజాంపేట్ బోనాల ఉత్సవాలకు రావాలని ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద ని ఆహ్వానించిన

### మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



**కుత్బుల్లాపూర్ జులై 19,ప్రభ:**
ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద ని నిజాంపేట్ లో ఆదివారం రోజు జరిగే బోనాల ఉత్సవాలకు అలాగే సోమవారం రోజు జరిగే రాజీవ్ గృహకల్ప లో తొట్టెలు వేడుకకు నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, సాంబశివారెడ్డి మిత్ర బృందం , జెఎస్ఆర్ యూత్ సభ్యులతో కలిసి ఎమ్మెల్సీ & ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికలను అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాంబ శివ రెడ్డి, నీరుడు యాదగిరి, బిక్షపతి, జలగం చంద్రయ్య, నర్సింగ్, శ్రీను,కురుమూర్తి జెఎస్ఆర్ యూత్ సభ్యులు ప్రవీణ్, చరణ్, ఉమా శంకర్, సందీప్,ఆవుల రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరణ



**కుత్బుల్లాపూర్ జులై 19,ప్రభ :**
షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద నియోజకవర్గం ప్రజలలు,నాయకుల నుండి వచ్చిన పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించారు. అనంతరం ఈనెల 26వ రోజున కొంపల్లి పట్టణంలో జడే స్పెషలిటి హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. 131 కుత్బుల్లాపూర్ డివిజన్, గణేష్ నగర్ టెంపుల్ నూతన కార్యవర్గాన్ని శాలువాతో సత్కారించి అభినందించారు. నియోజకవర్గంలో రేపు నిర్వహించబోయే బోనాల పండుగకు ముఖ్యతిథిగా హాజరువ్వాలని పలు ఆహ్వానాలు అందజేశారు. బతుకమ్మ బండ అభివృద్ధికి మరింత సహకరించాలని ఆయ బస్తివాసులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానాలు,వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండండి

**-అత్యవసరం తప్పితే ఎవరు బయటకి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియచేసిన పి ఏ సి చైర్మన్ గాంధీ**





**శేరిలింగంపల్లి జులై 19ప్రభ:**
రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పరిధిలోని పలు డివిజన్ల లో ముంపు ప్రాంతలలో కలిగే సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి ముంపుకు గురయ్యే లోతట్టు ప్రాంతల్లో పలు శాఖల సంబంధిత అధికారులతో కలసి పి ఏ సి చైర్మన్ గాంధీపర్యటించి, పరిశీలించి, సహాయక చర్యల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజలు అందరు వర్షకాలంను దృష్టిలో పెట్టుకొని అప్రమాత్రంగా ఉండలని, అత్యవసర పరిస్థితి తప్ప ఇంటి నుండి బయటకు రావొద్దు అని,ప్రతి ఒక్కరు కనీస స్వీయ రక్షణ చర్యలు పాటించాలని పిలుపునిచ్చిన పి ఏ సి చైర్మన్ గాంధీ.వాతావరణ శాఖ సూచన ల మెరకు అప్రమత్రంగా ఉండలని ఎడతెరిపి లేకుండా కురుస్తున్నా భారీ వర్షాల కారణంగా, ప్రజలు, ప్రతి కాలనీ వాసులు, తమ ఇండ్ల నుంచి ఎవరు బయటకి రావొద్దు అని, అత్యవసరం తప్పితే ఎవరు బయటకి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని , ఎటువంటి ఇబ్బందులు కలిగిన,(ఎలక్ట్రికల్,రోడ్లు,డ్రైనేజీ ,మంచి నీటి) వంటి సమస్య లు ఎదురైన , వెంటనే సంబంధిత అధికారులకు గాని, మాకు గాని, మా కార్యాలయంకు గాని సంప్రదించవల్సిందిగా మనవి అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. తెలియచేసారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని , జిహెచ్ఎంసి అధికారులు మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్ ,డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండలని , ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలని , ప్రజలు అభద్రత కు లోను కాకుండా ధైర్యంగా ఉండలని, వర్షాలు పడుతున్న సమయంలో ఇంటి నుండి బయటకి రాకుండా ఉండలని తప్పని పరిస్థితుల్లో బయటకి వస్తే తగు జాగ్రత్తలు తీసుకోవాలని అదేవిధంగా అధికారులు గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాలు ,నీరు నిల్వ ప్రాంతాలను గుర్తించి ప్రజలకు ఇబ్బంది కల్గకుండా, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని,అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ప్రజలకు నిత్యం ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ,ఎక్కడ ఏ సమస్య తలెత్తిన వెంటనే పరిష్కరించేలా చూడాలని అధికారులకు తెలియచేసారు. అధికారులకు పలు సలహాలు,సూచనలు ఇవ్వడం జరిగినది. నిత్యం అందుబాటులో ఉంటానని ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి గాని ,మా కార్యాలయం దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని, అదేవిధంగా వర్షకాలంను దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు .

**వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు..**

1.తడిసిన కరెంట్ స్థంబాలను ముట్టుకోరాదు.
2. తడిసిన చేతులతో స్టార్టర్లు కానీ మోటార్లు కానీ ముట్టుకోరాదు.
3.విద్యుత్ లైన్ కు తగులుచున్న చెట్లను ముట్టుకోరాదు.
4.విద్యుత్ లైన్ కు చెట్టు కొమ్మలు తగిలితే సంబంధిత అధికారికి తెలియచేయవలెను.
5.పార్కులలో గాని స్టేడియంలో గాని విద్యుత్ స్తంభాలు ముట్టుకోరాదు.
6.ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డు లను తడి చేతులతో ముట్టుకోరాదు..
7.బయట పెట్టిన లైట్లు నీటితో తడవకుండా చూసుకోవాలి.
8.కరెంటు కు సంబంధించిన వస్తువులు తడి చేతులతో ముట్టుకోరాదు.
9.చిన్న పిల్లలను కరెంటు వస్తువుల వద్దకు రాకుండా చూసుకోవాలి.
10.క్వార్టర్ లలో ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయకూడదు..
11.గాలి,దుమారం,వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోరాదు.
12.ఇంట్లో ఉన్న వాటర్ హీటర్ యొక్క స్విచ్ ఆఫ్ చేసి ప్లగ్ తీసిన తర్వాతనే నీళ్లు పెట్టిన వస్తువును ముట్టవలెను.
13.ఉరుములు మెరుపులతో వర్షం పడేటప్పుడు డిష్ కనెక్షన్ తీసివేయవలెను.
14.వర్షం పడుచున్నప్పుడు టీవీ,ఫ్రిడ్జ్ మరియు కంప్యూటర్ ల యొక్క స్విచ్ లను ఆఫ్ చేయవలెను, లేనిచో వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంటుంది.
15.కరెంటు లైన్ క్రింద సెల్ ఫోన్ మాట్లాడకూడదు
16.ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైన డ్యామేజ్ అయినచో సంబంధించిన అధికారి జె ఎల్ ఎం, ఏ ఎల్ ఎం , ఎల్ ఎం లేదా ఏ ఈ దృష్టికి తీసుకెల్లాలి అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఏ ఈ ప్రశాంత్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మౌలిక వసతుల కల్పనలో కుత్బుల్లాపూర్ ను ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా





**-ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్ జులై 19,ప్రభ :**
జగద్గిరిగుట్ట 126 డివిజన్ బీహార్ గల్లీ – సీసల బస్తి ప్రధాన రహదారి, సోమయ్య నగర్ బస్తీలలో 30 లక్షల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కాలనీలలో మౌలిక వసతులను కల్పించడం ప్రజా ప్రతినిధులుగా మా బాధ్యత అని, గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో మౌలిక వసతుల కల్పనలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. అనంతరం సోమయ్య నగర్ లోని నల్ల పోచమ్మ దేవాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, నాయకులు జైహింద్, అజం, విటల్, సాజిద్, ముంతాజ్, నాని, మహమూద్, ఖాయూమ్, సన్నీ, సంతోష్, లక్ష్మీ నాయక్, హాజీ, వెంకటేష్, లక్ష్మయ్య, జయ కృష్ణ, సీతమ్మ, బీహార్ బస్తీ అధ్యక్షులు ముఖేష్ కుమార్ సింగ్ మరియు ఇతర సంక్షేమ సంఘం సభ్యులు, సోమయ్య నగర్ అధ్యక్షులు తోక యాదగిరి, బస్తీ వాసులు గిరి, మనోజ్, విటల్, నరసింహా రెడ్డి, నాగేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు జన్మదిన వేడుకలు

**దంతలపల్లి జులై 19, ప్రభ:**
దంతలపల్లి మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మండల సెల్ అధ్యక్షులు జానీ పాషా జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జానీ పాషా తో కేక్ కట్ చేయించి, నాయకులందరూ కలిసి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మండల పార్టీ అధ్యక్షులు బట్టు నాయక్ మాట్లాడుతూ, షేక్ జానీ పాషా సుఖ సంతోషాలతో ఉండి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు ,



# మహిళా సాధికారత-జడ్చర్ల నుంచి నూతన యాత్ర







మీకు తమ్ముడిగా అండగా ఉంటాను-ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హామీ

మహిళా సంఘాలకు బస్సులు-ఆర్థికంగా మరింత బలోపేతం

ఇంద్ర శక్తి క్యాంటీన్లు, సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు-మహిళల కోసం ప్రత్యేక పథకాలు

మహిళా సంఘాలకు రూ.3.36 కోట్లు విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ

బస్సుల అద్దె కోసం రూ.1.38 కోట్లు,

లోన్ బీమా రూ.18.23 లక్షలు,

ప్రమాద బీమా రూ.30 లక్షలు,

SHG బ్యాంకు లింకేజ్ రూ.16.50 కోట్లు పంపిణీ

మహిళా శక్తికి అంకితమైన జడ్చర్లలో ఇందిరా మహిళా శక్తి విజయోత్సవం శనివారం ఘనంగా నిర్వహించబడింది. చైతన్యంతో నిండిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కోత్వాల్ గారు, జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు, జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి గారు పాల్గొన్నారు. అలాగే మైనారిటీ మహిళల కోసం కుట్టు మిషన్లను అందజేశారు. మహిళలకు ఆర్థికంగా స్వయం ఉపాధి కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే అన్నారు.

**ఈ సందర్భంగా అనిరుధ్ రెడ్డి గారు మాట్లాడుతూ –**

మహిళల అభివృద్ధి లేకుండా సమాజ అభివృద్ధి సాధ్యం కాదు. మహిళా సాధికారత మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత. మీకు తమ్ముడిగా మిమ్మల్ని ఎప్పటికీ కాపాడతాను" అని స్పష్టంగా హామీ ఇచ్చారు. "జడ్చర్లను అభివృద్ధిలో నెంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దతాం" అని తెలిపారు.

**ప్రత్యేకంగా మహిళల కోసం :**

ఇంద్ర శక్తి క్యాంటీన్లు

పెట్రోల్ బంకులు

సోలార్ ప్లాంట్లు వంటి పథకాలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత గారు, amc చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి గారు, కౌన్సిలర్లు, మార్కెట్ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్విన్ కాలనీ డివిజన్ లో సుడిగాలి పర్యటన చేసిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్





**శేరిలింగంపల్లి జులై 19,ప్రభ:**
కురిసిన భారీ వర్షానికి 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో పలుచోట్ల వరదనీరు రోడ్డు మీద ప్రవహించడంతో వాహనదారులకు ఇబ్బంది అవుతుందన్న విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శుక్రవారం రోజున మరియు ఈరోజు పలు కాలనీలలో పర్యటించి జి.ఎచ్.ఎం.సి సిబ్బందితో వరదనీటిని క్లియర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నిన్న కురిసిన భారీ వర్షానికి డ్రైనేజీ మ్యాన్ హోల్స్ నుండి రోడ్లపై ప్రవహిస్తున్న వరదనీరుని వెంటనే సిబ్బందితో తొలగించడం జరిగిందని అన్నారు. ప్రదానరహదారి కావడంతో వాహనదారులకు ఇబ్బంది కలగకుండా, ట్రాఫిక్ నిలిచిపోకుండా వరదనీటిని క్లియర్ చేయడం జరిగిందని అన్నారు. అకాల వర్షాలతోఎటువంటి ఇబ్బందులు కలిగిన,(ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి) వంటి సమస్య లు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు గాని, మాకు గాని, మా కార్యాలయంకు గాని సంప్రదించాలని తెలియచేసారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని , జిహెచ్ఎంసి అధికారులు మరియు మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్ , డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలని తెలియచేసారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, జనార్ధన్, గోపాల్, కైసర్, సుధాకర, మోజెస్, జి.ఎచ్.ఎం.సి సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతకు మారుపేరు హైదరాబాద్ సువర్ణం జువెలర్స్

-వచ్చేసింది మన నల్లగొండకి సువర్ణం జువెలర్స్

-నల్గొండ జిల్లా జూలై 19 వేముల ఎక్స్ప్రెస్ ప్రతినిధి



**నల్లగొండ జులై 19,ప్రభ :**
నల్లగొండ పట్టణంలో సువర్ణం జువెలరీ హైదరాబాద్ షోరూం డైమండ్ ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ఎగ్జిబిషన్ జూలై 19 ,20 తేదీలలో ఎగ్జిబిషన్ కార్యక్రమం నల్గొండలో కొనసాగుతుంది. ఈ ఎగ్జిబిషన్లో వివిధ రకాల బంగారు ఆభరణాలు ప్రదర్శిస్తున్నారు అదే విధంగా విక్రయిస్తున్న కస్టమర్ లందరూ ఈ ఎగ్జిబిషన్ ని సందర్శించి డైమండ్ ఆభరణాలు చూడవచ్చని విక్రయించవచ్చని తెలిపారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మరియు వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ నల్లగొండ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి , మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య ముఖ్యఅతిథిగా విచ్చేశారు. వారు మాట్లాడుతూ నాణ్యతకు మారుపేరు సువర్ణం జువెలర్స్ వారు మన నల్లగొండ కి వచ్చి ఇక్కడ మేకింగ్ చార్జెస్ లేకుండా అమ్మకాలు జరపడం జరుగుతుంది. నాణ్యత గల బంగారు ఆభరణాలు కస్టమర్లు అందరూ సద్వినియోగం చేసుకోగలరని తెలియజేశారు. సువర్ణం జువెలర్స్ స్టోర్ మేనేజర్ కంతాల కార్తీక్ మాట్లాడుతూ హైదరాబాద్ కు చెందిన ప్రముఖ జ్యువెలరీ రిటైలర్ సువర్ణం జువెలరీ మార్ట్ క్యాపిటల్ మార్కెట్లోకి వచ్చి గత ఐదు సంవత్సరాలుగా అమ్మకాలు జరపడం జరుగుతుంది అదేవిధంగా హైదరాబాద్లో రెండు బ్రాంచ్ లు కూడా అక్కడికి వచ్చి కస్టమర్లు సద్వినియోగం చేసుకోవాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సువర్ణం జ్యువెలర్స్ స్టోర్ మేనేజర్ మార్కెటింగ్ మేనేజర్ బొడ్డు సాయికుమార్, అదేవిధంగా సువర్ణ జువెలరీస్ ఉద్యోగులు కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.



## శానిటేషన్ సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్టులను అందజేసిన కార్పొరేటర్ మాధవరం రోజదేవి రంగా రావు



**శేర్లింగంపల్లి జులై 19,ప్రభ:**
వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని బాగ్ అమీర్ వార్డ్ కార్యాలయంలో వర్షాకాలం నేపథ్యంలో శానిటేషన్ సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్టులను స్థానిక నాయకులతో కలిసి సిబ్బందికి కార్పొరేటర్ మాధవరం రోజదేవి రంగా రావు అందజేసారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాధవరం రోజా దేవి మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో శానిటేషన్ సిబ్బంది ఆరోగ్యంగా ఉండాలని వారికి రక్షణ కిట్లను అందజేయడం జరిగిందని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో కిట్టులలో చాలా మొత్తంలో నాణ్యతతో కూడిన సామగ్రిని అందజేశామని, ఈసారి మాత్రం అకిట్లలో చాలావరకు సామాగ్రి తగ్గించి ఇవ్వడం సరికాదని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీల కంటే ఎక్కువగా ఇస్తానని అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 420 హామీల్లో ఎలా మోసం చేస్తుందో ఆఖరికి శానిటేషన్ సిబ్బందికి గత ఏడాది ఇవ్వాల్సిన సామాగ్రి ఇవ్వకపోగా ఇప్పుడు ఇస్తున్న కిట్లలో సామాగ్రి తగ్గించడమే కాకుండా నాణ్యతలేని సామాగ్రి ఇవ్వడం చాలా దురదృష్టకరమని ,కేసీఆర్ సిబ్బందికి మూడు సారులు వేతనాలు పెంచారని మీరు కూడా పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తీగల కృష్ణారావు, యంజాల యాదగిరి, మురళి, జగదీష్ గౌడ్,రవీందర్ రావు, నరహరి,సతీష్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఖమ్మం జిల్లా 23వ మహాసభలకు ఖమ్మం నుండి కదలిన నగర ప్రతినిధులు



**ఖమ్మం జూలై 19ప్రభ:**
ఈనెల 19,20వ తేదీల్లో ఖమ్మం జిల్లా మధిర పట్టణంలో జరుగుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా 23వ మహాసభలు విజయవంతం చేసేందుకు ఖమ్మం నగరం నుండి పదుల సంఖ్యలో ప్రతినిధులు కదిలి వెళ్ళడం జరిగింది. మహాసభలు మధిర పట్టణంలో రెడ్డి పంక్షన్ హల్ నందు జరుగుతున్న నేపథ్యంలో రెండు రోజుల పాటు పార్టీ నిర్మాణం భవిష్యత్తు కార్యాచరణ జిల్లా ప్రజా సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని మహాసభల నుండి నిర్ణయాలు తీసుకుంటారని పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మహాసభలకు మధిర వెళ్ళిన వారిలో ఖమ్మం నగరం టూ టౌన్ ఏరియా కార్యదర్శి యానాల సాంబశివారెడ్డి, త్రీ టౌన్ ఏరియా కార్యదర్శి నూనె శశీదర్, నాయకులు గాదె లక్ష్మీ నారాయణ, మంద వెంకటేశ్వర్లు, పేరబోయిన మోహన్ రావు, షేక్ చానా, జ్వాల నర్సింహారావు, షేక్ సైదా, బోడా వీరన్న, యం.డి.మజీద్, మహిళా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయా భూములు అమ్మొద్దని ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదా

-వరసిద్ధి వినాయక దేవాలయం ముందు ఆలయ భక్తులు ధర్నా





**కూకట్ పల్లి జులై 19,ప్రభ :**
వరుసగా రెండవ రోజు వరసిద్ధి వినాయక దేవాలయం ముందు ఆలయ భక్తులు ధర్నా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డక తర్వాత గుడులు, బడులు, 30 గజాల భూములను హౌసింగ్ బోర్డ్ అధికారులు అమ్మకానికి పెట్టి దేవాలయాలను అరిష్టం చేస్తున్నారని హిందూ బంధువులు స్థానికవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కె.పి.హెచ్.బి కాలనీలో 40 సంవత్సరాలుగా ఉంటున్నటువంటి వరసిద్ధి వినాయక దేవాలయానికి సంబంధించిన భూమిని హౌసింగ్ బోర్డ్ అధికారులు అమ్మకానికి పెట్టాలని ఉద్దేశంతో దాని చుట్టూ ప్రహరీ నిర్మించి కోట్ల రూపాయలు దండుకోవాలని చూస్తున్నారు తప్పితే వినాయక భక్తులకు ఆలయానికి ఉన్న భూములు అమ్మొద్దని ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కె.పి.హెచ్.బి కాలనీలో కనపడిన భూములన్ని అమ్ముతున్నారని కానీ ప్రతి వినాయక చవితి దేవీ నవరాత్రి ఉత్సవాలలో, అయ్యప్ప మలదరణ సమయాలలో దాదాపు 5000 మంది భక్తులకు అన్నదానం చేసేటువంటి స్థలాన్ని హౌసింగ్ బోర్డ్ అధికారులు అమ్మకానికి చేపట్టొద్దని, సీఎం రేవంత్ రెడ్డి కూడా దీనిపై స్పందించి ఆలయానికి సంబంధించిన భూములను చూడాలని కాలనీవాసులు, లక్ష్మీ గణపతి భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రాజకీయ శిక్షణ తరగతుల కోసం ఢిల్లీకి బయలు దేరిన మహిళ నేతలు



**కుత్బుల్లాపూర్ జులై 19,ప్రభ:**
మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్కాలంబ, రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు ఆదేశాల మేరకు మేడ్చల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ళ లక్ష్మి ఆద్వర్యంలో ఢిల్లీలో ఈ నెల 20, 21 తేదీలలో జరగనున్న రాజకీయ శిక్షణ తరగతుల కోసం మేడ్చల్ జిల్లా నుంచి 35 మంది మహిళ కాంగ్రెస్ నేతలు శనివారం ఉదయం న్యూఢిల్లీ బయలుదేరి వెళ్లారు. అల్కలాంబ ఆధ్వర్యంలో జరగనున్న తరగతులకు జిల్లా ప్రధాన కార్యదర్శులు మెరుగు సునీత, జాజాల రమ్య, వికారాబాద్ అధ్యక్షురాలు సంతోష, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## విలేకరి నర్సింగ్ ను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ జులై 19,ప్రభ:**
జగద్గిరిగుట్ట 126 డివిజన్ వాసులు విలేకరి నర్సింగ్ ఆరోగ్య పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఈరోజు వారి నివాసంలో పరామర్శించారు. నర్సింగ్ కు ఆండగ ఉంటానని భరోసా నిచ్చారు.ఈ పరామర్శ లో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, నాయకులు నాని, జయకృష్ణ, మేడ్చల్ జిల్లా జర్నలిస్ట్ సంఘం అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ కోశాధికారి శేషా రెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులపై మంత్రి శ్రీధర్ బాబు సమీక్ష



**కుత్బుల్లాపూర్ జులై 19,ప్రభ :**
మియాపూర్ నుండి గండిమైసమ్మ వరకు 6 లైన్ల రోడ్డు విస్తరణ, బాచుపల్లి ఫ్లై ఓవర్ మల్లంపేట్ ఎగ్జిట్ ఓ ఆర్ ఆర్ నుండి బాచుపల్లి వరకు రోడ్డు విస్తరణ మరియు కొంపల్లి నుండి బహదురుపల్లి , గండిమైసమ్మ నుండి బాచుపల్లి వెళ్లే రహదారిలో 1. 5 కి మీ రోడ్డు ఫారెస్ట్ ని అనుకోని ఉండడం వలన ఫారెస్ట్ సంబందించిన అనుమతుల గురించి నిన్న మినిస్టర్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో సమావేశంలో మినిస్టర్ సదురు ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి ప్రణాళిక రూపొందించి జులై నెల ఆఖరి లోపు పనులు పూర్తిచేసుకోని సెప్టెంబర్ లో ప్రారంభించాలని సూచించారు అదే విదంగా జీడిమెట్ల నుండి షాపూర్ వెళ్లే పైప్ లైన్ రహదారి లో షీల్డ్ బ్రిడ్జి పనులు త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్, జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ కమిషనర్లతో, రెవిన్యూ డివిజినల్ %ఢ% జోనల్ కమీషనర్ ఆఫీసర్లతో , తహసీల్దార్ కు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, మల్కాజ్గిరి నియోజకవర్గ ఇంచార్జి మైనంపల్లి హనుమంత్ రావు, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సరెడ్డి భూపతి రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్, మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి సీనియర్ నాయకులు పాల్గొన్నారు .

## ఆమనగల్లు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న

**శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి**

**వేములపల్లి, జులై 19,ప్రభ:**
వేములపల్లి మండలలంలోని ఆమనగల్లు గ్రామంలోని ప్రసిద్ధ పార్వతీ రామలింగేశ్వర స్వామి ని కుటుంబ సమేతంగా దర్శించుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి. తమ ప్రథమ కుమారుడు అఇన బత్తుల సాఇ ప్రసన్న రెడ్డి వివాహ పత్రికను స్వామి వారికి సమర్పించి ప్రత్యేక పూజలునిర్వహించచారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు, లక్ష్మీ దేవి గూడెం కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఆర్మూర్ లో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య..

**ఆర్మూర్,జులై 19,ప్రభ:**
ఆర్మూర్ పట్టణంలో గల వేల్పూర్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో బైపిసి ఇంటర్ సెకండియర్ చదువుతున్న కామారెడ్డి జిల్లా నిజం సాగర్ మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన గడ్డం సంతోష్ (17) అనే విద్యార్థి పాఠశాల ప్రక్కనగల ప్రదేశంలో చెట్టుకుఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి గడ్డం సంతోష్,వేల్పూర్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఘటన చోటు చేసుకుంది.విద్యార్థి మృతి పై ఆందోళన వ్యక్తం చేసిన విద్యార్థి సంఘం నాయకులు బీజేవైఎం పి డి ఎస్ యు కమ్యూనిస్టు పార్టీలకు సంబంధించిన విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి.దీనిపై సరైన దర్యాప్తు చేయాలని వాళ్ళు డిమాండ్ చేశారు.ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న మృతుడు గడ్డం సంతోష్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు దర్యాప్తు చేస్తున్న ఆర్మూర్ పోలీసులు ఆర్మూర్ మండలంలోని పిప్రి గ్రామ సమీపంలో వేల్పూర్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాలకు చెందిన ఓ ఇంటర్ విద్యార్థి హాస్టల్ ప్రాంగణంలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.వేల్పూర్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం బైపిసి చదు వుతున్న విద్యార్థి గడ్డం సంతోష్ ఉదయం



వ్యాయామం పూర్తిచేసుకుని తర్వాత ఆత్మహత్య కు పాల్పడ్డాడు.డిగ్రీ కళాశాల వెనుక గల నర్సరీ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది.స్థానిక విద్యార్థి సంఘం నాయకులు,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు సమాచారం తెలుసుకొని హుటా హుటిన కళాశాలకు వెళ్లి అధ్యాపకులను సంప్రదిస్తే మొదట తమ విద్యార్థి కాదని బుకాయించడం పలు అనుమానాలకు తావిస్తుందని వారు తెలిపారు.కళాశాల అధ్యాపకుల పర్యవేక్షణ లోపం వలన ఈ దుర్ఘటన జరిగినట్లు తెలుస్తుందన్నారు.ప్రిన్సిపల్ నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ విద్యార్థి సంఘం నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నత అధికారులు ఈ ఆత్మహత్యపై విచారణ జరపాలని బిఆర్ఎస్ నాయకులు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ విట్టల్ రావు పిడియస్ యు నాయకులు బీజేవైఎం నాయకులు మరికొన్ని విద్యార్థి సంఘాలు దీనిపై సరైన విచారణ జరిపించి న్యాయం జరిగేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. గతంలో వేల్పూరు చెందిన ఈ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలను ఆర్మూర్ కు తరలించారు. సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రాంగణంలోని వేల్పూర్ సంక్షేమ కళాశాల, హాస్టల్ కొనసాగుతోంది. ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ. సత్యనారాయణ గౌడ్, సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని వారు తెలిపారు.మృతునికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఆయన అన్నారు.

# నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా స్థానిక ఎన్నికల్లో గెలుపు బిజెపి పార్టీదే

**-బిజెపి నాయకుల డాక్టర్ ఎస్.ప్రకాష్ రెడ్డి,కొప్పు భాష**

**వనపర్తి జిల్లా ,జులై 19,ప్రభ:**
ఈరోజు జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికలపై వనపర్తి జిల్లా స్థాయి కార్యశాల (వర్క్ షాప్) నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా.ఎస్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఏడాదిన్నరగా స్థానిక ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేసిన రేవంత్ రెడ్డకి కోర్టు మెట్టికాయలు వేస్తే ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు సన్నద్ధమవుతుందని స్థానిక ఎన్నికలపై బిజెపి శ్రేణులను కార్యోన్ముఖులను చేయడానికి కార్యాశాలను జరుగుతుందని వార్డు మెంబర్ సర్పంచి ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నిక ఏదైనా బిజెపి అన్ని స్థానాలలో అభ్యర్థులను పోటీకి నిలబెట్టాలని ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్ ఏదైనా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని ఎంపిక చేసి అభ్యర్థిగా నిలబెట్టి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత పదకొండు యేళ్ళలో పేదలకు ఉచిత రేషన్ సన్న బియ్యం ఉజ్వల సిలిండర్లు సిసి రోడ్లు ఎల్ఇడి బల్బులు రైతు వేదికలు హరితహారం ద్వారా మొక్కల నాటే కార్యక్రమం ఉపాధి హామీ పథకం వైకుంఠధామాలు స్వచ్ఛభారత్ మరుగుదొడ్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా ఇళ్ల నిర్మాణం విశ్వకర్మ యోజన ద్వారా చేతివృత్తుల వారికి బ్యాంకు రుణాలు ముద్రా రుణాలు వీధి వ్యాపారులకు స్వనిధి రుణాలు పీఎం శ్రీ ద్వారా పాఠశాలలకు అటల్ టింకరింగ్ ల్యాబు సౌకర్యాలు



గ్రామీణ సడక్ యోజన ద్వారా గ్రామీణ రహదారులు జాతీయ రహదారులు బేటి పడావో బేటి బచావో సుకన్య సమృద్ధి యోజన జీరో అకౌంట్ లు 14 & 15వ ఆర్థిక సంఘం ద్వారా గ్రామపంచాయతీ కార్మికులకు %ఢ% సర్పంచులకు జీతాలు గ్రామపంచాయతీ నూతన భవనాల నిర్మాణాలు ఇలా అనేక సంక్షేమ పథకాలను గడప గడపకుకు తిరిగి బిజెపికి మద్దతు కూడగట్టినప్పుడే బిజెపి అభ్యర్థి గెలిచే అవకాశం ఉంటుందని గుర్తు చేశారు.మరో ముఖ్య అతిథి ఎస్సీ మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షులు సంస్థాగత ఎన్నికల జిల్లా ప్రభారీ కొప్పు భాషా మాట్లాడుతూ అబద్ధపు అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ స్థానిక ఎన్నికల్లో గెలిచే అవకాశం లేదని కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తప్పకుండా ఇవ్వాల్సిందేనని బీసీ రిజర్వేషన్లు రిజర్వేషన్లపై తీసుకొచ్చిన ఆర్డినెన్స్ కార్యరూపం దాలిస్తే బీజేపీ మద్దతుతోనే సాధ్యమైందని అలా కాని పక్షంలో 42% రిజర్వేషన్ల పేరుతో బీసీలను మభ్య పెట్టాలని చూస్తే కాంగ్రెస్ పార్టీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దోషిగా నిలబెట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడగడానికి వచ్చే కాంగ్రెస్ కార్యకర్తలను తరిమి తరిమి కొట్టేలా ప్రజలందరిని జాగృతం చేయాలని గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి మద్దతుగా నిలబడిన 63,000 మంది ఓటర్లను గడపగడపకు వెళ్లి కలిసి మరొక మారు మోదీ కి మద్దతుగా నిలబడి గ్రామాలను అభివృద్ధి చేసుకునే అవకాశం కల్పించాలని కోరుతూ ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో విజయకేతనం ఎగరవేయాలని పిలుపునిచ్చారు.ఈసమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి అయ్యగారి ప్రభాకర్ రెడ్డి నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి పోతుగంటి. భరత్ ప్రసాద్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి శ్రీశైలం జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు మహిళా మోర్చా రాష్ట్ర సాహకోశాధికారి జ్యోతి రమణ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అలివేలమ్మ జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి సుమిత్రమ్మ ఏ సీతారాములు ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి కోశాధికారి బాశెట్టి శ్రీనివాసులు జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు జిల్లా అధికార ప్రతినిధులు గజరాజుల తిరుమలేష్ గోర్ల బాబురావు మోర్చాల జిల్లా అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్ గంధం ప్రవీణ్ మాజీ పట్టణ అధ్యక్షులు బచ్చు రాము ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు కుమార్ జిల్లా కౌన్సిల్ సభ్యులు రంగస్వామి గౌడ్ సత్యనారాయణ పి బాలరాజు అజయ్ గౌడ్ భగవంతు యాదవ్ మండల అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ వెంకటేష్ తిరుపతిరెడ్డి బుచ్చిబాబు గౌడ్ చెన్నయ్య క్రాంతి నాయుడు బాలు నాయక్ మోర్చాల నాయకులు వెంకట్రాంరెడ్డి కాటమోని కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది-ప్రకాష్ గౌడ్

**-మహిళా సంఘాలకు రూ. 90 లక్షల చెక్కుల పంపిణీ**
**-వడ్డీ లేని రుణాలు, స్వయం ఉపాధికి అవకాశం**
**-షాపూర్ గ్రామంలో మహిళా వారోత్సవాలు ఘనంగా నిర్వహణ**

**రాజేంద్రనగర్,జులై 19,ప్రభ:**
రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ మండలం షాపూర్ గ్రామంలో మహిళా వారోత్సవాలు ఎస్వీఆర్ గార్డెన్స్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ"రాష్ట్ర ప్రభుత్వం




మహిళల ఆర్థికాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని వడ్డీ లేని రుణాలు, పావలావడ్డీ పథకాల కింద రూ. 340 కోట్లు విడుదల చేసింది. అందులో శంషాబాద్ మండలానికి రూ. 90 లక్షల చెక్కులు మహిళా సంఘాలకు అందజేశాం," అని తెలిపారు.మహిళలు ఆర్థికంగా బలపడితేనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ నిధులను సద్వినియోగం చేసుకొని, స్వయం ఉపాధిని అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీవో జోజప్ప, డీపీఎం జయశ్రీ, మండల స్పెషల్ ఆఫీసర్ ఉల్లాస్, ఎంపీడీవో మున్ని, మాజీ జెడ్పిటీసీ నీరటి తన్వి రాజు ముదిరాజ్, మండల పార్టీ సీనియర్ నాయకులు చంద్రా రెడ్డి, కో-ఆపరేటివ్ చైర్మన్లు శ్రావణ్ కుమార్ గౌడ్, దవణాకర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనెగొని శ్రీకాంత్ గౌడ్, మహేందర్ ముదిరాజ్, కోటేశ్వర్ గౌడ్, గుడాల కృష్ణయ్య గౌడ్, కొడావత్ రవీందర్ నాయక్, సతీష్ యాదవ్, రమేష్ యాదవ్, ఉదయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు హాజరయ్యారు.



# బాలీవుడ్ లో శ్రీలీల జోరు

పెళ్లి సందడి సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైన శ్రీలీల.. ధమాకాతో బ్లాక్ బస్టర్ హిట్టుకొట్టింది. ఈ సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీలో ఈ ముద్దుగుమ్మ పేరు మారుమోగింది. దీంతో ఈ బ్యూటీకి వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. ఒక్క ఏడాదిలోనే ఏకంగా అరడజనుకుపైగా సినిమాలతో ప్రేక్షకులను అలరించింది ఈ ముద్దుగుమ్మ. కానీ ఆ తర్వాత ఆమె నటించిన స్కంద, ఆదికేశ, ఎక్స్ట్రాఆర్డినరీ మ్యాన్, రాబిన్‌హుడ్ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్స్ అయ్యాయి. దీంతో ఈ బ్యూటీకి అవకాశాలు తగ్గిపోయాయి. వరుసగా ఫ్లాపులతో సతమతమవుతున్న టైంలోనే పుష్ప 2 చిత్రంలో కిస్సిక్ అంటూ స్పెషల్ పాటతో ఆకట్టుకుంది. ప్రస్తుతం తెలుగులో రవితేజతో మాస్ జాతర, పవన్ కళ్యాణ్ జోడిగా ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రాల్లో నటిస్తుంది. ఇటు తెలుగులో చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్న ఈ అమ్మడు.. ఇప్పుడు బాలీవుడ్ పై ఫోకస్ పెట్టింది.ప్రస్తుతం హిందీలో కార్తిక్ ఆర్యన్ సరసన ఓ లవ్ స్టోరీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇదివరకే ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్స్, సాంగ్స్ రిలీజ్ అయ్యాయి. ఇక ఇప్పుడు బాలీవుడ్ లో మరో ఆఫర్ కొట్టేసినట్లుగా తెలుస్తోంది. అతడు మరెవరో కాదు.. రణవీర్ సింగ్. తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం.. రణవీర్ హీరోగా వస్తున్న యాక్షన్ ఎంటర్టైనర్ చిత్రంలో శ్రీలీల కథానాయికగా నటించనున్నట్లు టాక్. ఇప్పటికే ఆమెతో సంప్రదింపులు జరిపారని.. త్వరలోనే దీనిపై అఫిషియల్ అనౌన్స్మెంట్ రానుందని ప్రచారం జరుగుతుంది. ఈ చిత్రంలో బాబీ డియోల్ కీలకపాత్రలు నటిస్తున్నారు. రణవీర్ సినిమాతోపాటు శ్రీలీలకు హిందీలో మరిన్ని ఆఫర్స్ వస్తున్నట్లు సమాచారం.ప్రస్తుతం శ్రీలీల చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆమె పర్సనల్ విషయాల గురించి నిత్యం ఏదోక రూమర్స్ ఫిల్మ్ వర్గాల్లో చక్కర్లు కొడుతున్నాయి. బాలీవుడ్ హీరో కార్తిక్ ఆర్యన్ తో శ్రీలీల ప్రేమలో ఉందనే టాక్ నడిచింది. తాజాగా ఈ రూమర్స్ పై క్లారిటీ ఇచ్చింది. షూటింగ్ సమయంలో అమ్మ ఎప్పుడూ తనతో ఉంటుందని.. ఇంకా ప్రేమలో పడే అవకాశం ఎక్కడుంటుందని చెప్పింది.




# హిందీలో 'సామ్రాజ్య' పేరుతో రాబోతున్న విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్'

స్టార్ కథానాయకుడు విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'కింగ్‌డమ్'. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం జూలై 31న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమాను హిందీలో విడుదల చేయట్లేదని కొన్ని రోజులుగా రూమర్స్ వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ రూమర్స్‌కి చెక్ పెడుతూ హిందీలో విడుదల తేదీని ప్రకటించారు. ఈ సినిమాను హిందీలో కూడా జూలై 31న విడుదల చేయబోతుండగా.. టైటిల్ మాత్రం ఛేంజ్ చేశారు. కింగ్‌డమ్‌కి బదులుగా ఈ చిత్రం సామ్రాజ్య పేరుతో హిందీలో విడుదల కాబోతుంది. ఈ విషయాన్ని తెలుపుతూ చిత్రయూనిట్ కొత్త పోస్టర్‌ను పంచుకుంది.కింగ్‌డమ్ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ మూవీలో హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్నది. సత్యదేవ్ కీలకపాత్రలో నటిస్తున్నాడు. అనిరుధ్ రవిచంద్ర మ్యూజిక్ అందిస్తున్నాడు.

# మరో కొత్త బిజినెస్ స్టార్ట్ చేసిన సమంత..

## ఈసారి లగ్జరీగానే ప్లాన్ చేసిందిగా..

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత పేరు కొన్ని రోజులుగా వార్తలలో నిలుస్తున్న సంగతి తెలిసిందే. సినిమాల గురించి కాకుండా నిత్యం డేటింగ్ వార్తలతో ట్రెండింగ్ లో ఉంటుంది. ఇండస్ట్రీకి వచ్చి 15 ఏళ్లు దాటినప్పటికీ ఇప్పటికీ ఏమాత్రం క్రేజ్ తగ్గలేదు. తెలుగు, తమిళంలో భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించింది.కొన్నాళ్లుగా అనారోగ్య సమస్యలతో సినిమాలకు దూరంగా ఉన్న సామ్.. ఇప్పుడిప్పుడే తిరిగి రీఎంట్రీ ఇస్తుంది. ఇటీవలే శుభం సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చింది. చిన్న సినిమాగా వచ్చిన శుభం బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ మౌత్ టాక్ సొంతం చేసుకుంది. మరోవైపు సామ్ ఇప్పుడిప్పుడే పలు ప్రాజెక్ట్ ఒప్పుకున్నట్లు సమాచారం.ఇదంతా పక్కన పెడితే కథానాయికగా, నిర్మాతగా రాణిస్తున్న సామ్.. ఇప్పుడు వ్యాపారరంగంలోకి అడుగుపెడుతుంది. ఇప్పటికే సాకి పేరుతో దుస్తుల వ్యాపారంలో పెట్టుబడులు పెట్టింది సామ్. ఇక ఇప్పుడు మరో కొత్త బిజినెస్ ప్లాన్ చేసిందట. ఇంతకీ సామ్ చేయబోతే న్యూ బిజినెస్ ఏంటో తెలుసుకుందామా.లేటేస్ట్ సమాచారం ప్రకారం సమంత ఇప్పుడు లగ్జరీ పెర్ ఫ్యూమ్ బిజినెస్ స్టార్ట్ చేసింది. ఇందుకు సంబంధించిన కాన్సెప్ట్ నుంచి బ్రాండింగ్ వరకు అన్నీ తానే దగ్గరుండి చూసుకుంటుందట. ప్రొడక్ట్ రెడీ అయ్యాక తానే బ్రాండ్ అంబాసిడర్ గా మారి మార్కెటింగ్ సైతం చేయాలని భావిస్తుందట.సినిమాలతోపాటు ఇకపై వ్యాపారాలపై సైతం సామ్ ఫోకస్ చేయాలని భావిస్తుందట. ఇక సామ్ ఒక్కో సినిమాకు భారీగా పారితోషికం తీసుకుంటుంది. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ఎప్పటికప్పుడు లేటేస్ట్ ఫోటోస్ షేర్ చేస్తుంటుంది.




# రూ.100 కోట్లు ఇచ్చినా ఈ హీరోతో అస్సలు నటించను..

## నయనతార షాకింగ్ కామెంట్స్..



లేడీ సూపర్ స్టార్ నయనతార.. పాన్ ఇండియా లెవల్లో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకున్న హీరోయిన్. దక్షిణాదిలో అత్యధిక పారితోషికం తీసుకునే హీరోలలో ఆమె ఒకరు. తెలుగుతోపాటు తమిళం, హిందీలోనూ వరుస సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ.ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి హీరోగా డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న కొత్త ప్రాజెక్టులో నటిస్తుంది. ఇటీవలే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ అయ్యింది.అయితే రూ. 100 కోట్లు ఇచ్చినప్పటికీ ఓ హీరోతో నటించనని ముఖం మీదే చెప్పేసిందట నయన్. ఇంతకీ ఆ హీరో ఎవరో తెలుసా.. ?ప్రస్తుతం చిరంజీవితోపాటు కేజీఎఫ్ స్టార్ యష్ నటిస్తున్న టాక్సిక్ చిత్రంలోనూ నటిస్తుంది. ఇవే కాకుండా తమిళంలో మరిన్ని సినిమాలకు సైతం నయన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. వంద కోట్లు ఇచ్చినా ఆ హీరోతో నటించనని చెప్పేసిందట నయన్. ఇంతకీ అతడు ఎవరో తెలుసా.. అతడే శరవణన్.ది లెజెండ్ సినిమాతో హీరోగా వెండితెరకు పరిచయమయ్యాడు శరవణన్. 2022లో విడుదలైన ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. అయితే తన సినిమాలో నయనతారను కథానాయికగా తీసుకోవాలని భావించాడట. కానీ ఆ సినిమా అవకాశాన్ని నయన్ సున్నితంగా రిజెక్ట్ చేసిందని సమాచారం.ది లెజెండ్ సినిమాతో హీరోగా వెండితెరకు పరిచయమయ్యాడు శరవణన్. 2022లో విడుదలైన ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. అయితే తన సినిమాలో నయనతారను కథానాయికగా తీసుకోవాలని భావించాడట. కానీ ఆ సినిమా అవకాశాన్ని నయన్ సున్నితంగా రిజెక్ట్ చేసిందని సమాచారం.

# 'హరి హర వీరమల్లు' టికెట్ ధరల పెంపునకు ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్



స్టార్ నటుడు పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు' సినిమా టికెట్ ధరల పెంపునకు ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఈ చిత్రం జులై 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుండగా.. సినిమా విడుదలైన రోజు నుంచి 10 రోజుల వరకు రేట్లు పెంచడానికి ప్రభుత్వం అనుమతినిచ్చింది. మొదట రెండు వారాలు రేట్లు పెంచేందుకు అనుమతి ఇవ్వాలని చిత్ర నిర్మాతలు ప్రభుత్వాన్ని కోరగా.. ప్రభుత్వం తిరస్కరిస్తూ.. 10 రోజుల వరకే అవకాశం ఇచ్చింది. ఇక పెంచిన రేట్లను బట్టి చూసుకుంటే.. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో ఒక్కో టికెట్‌పై లోయర్ క్లాస్‌కి రూ.100 అప్పర్ క్లాస్‌కి రూ.150 పెంచుకునే అవకాశం కల్పించారు. మల్టీప్లెక్స్‌లలో అయితే రూ.200 వరకు పెంచుకోవడానికి అనుమతి లభించింది. మరోవైపు టికెట్ ధరలను పెంచాలంటూ చిత్రబృందం తెలంగాణ ప్రభుత్వాన్ని కూడా కోరినట్లు తెలుస్తుంది. ఈ సినిమాకు క్రిష్, జ్యోతికృష్ణ సంయుక్తంగా దర్శకత్వం వహించగా.. నిధి అగర్వాల్ కథానాయికగా నటించింది. ఏఎం రత్నం నిర్మించారు.

Edited, printed and owned by **BHIROJU KISHORE CHARY,** printed at **SHIVA KESHAVA PRINTERS**, FLAT NO .30, BLOCK NO.8, RAJEEVHEELS JAGATH-GIRIGUTTA QUTHBULLAPUR, MEDCHAL,(MALKAJGIRI)editor BHIROJU KISHORE CHARY,RNI Regn No TELTEL 2021/81472